తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

గురువారం

18 డిసెంబర్ 2025

Follow :






## అభివృద్ధి పనులను పరిశీలించిన

# కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ డిసెంబర్ 17 (జనం సాక్షి):** ఉప్పల్ సూర్య నగర్‌లో రూ.42 లక్షలతో ఉప్పల్ సూర్యనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 42 లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను డిఈ వెన్నెల్లా గౌడ్ ఏఈ రాజ్ కుమార్ మరియు హెచ్ఎఎస్ అధికారి సత్యనారాయణ మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే సూర్యనగర్ నగర్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ప్రసాద్, వి వెంకటేశ్వర్లు, కృష్ణరెడ్డి, రాజేశ్వరి, ఉషన్న,మేకల రామ్ రెడ్డి, షమీర్పేట్ హనుమంత్ రెడ్డి, రామలక్ష్మి,తుమ్మల దేవి రెడ్డి రత్నం, శంకర్, శాస్త్రి, షమీర్పేట్ రాకేష్ రెడ్డి,దీక్షిత్, సంజీవ్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ, బీమ్‌సేన్, కంచమిది శ్రీనివాస్, లింగ రెడ్డి,బొడిగే మల్లేష్,వెంకటేష్ డిసి ఎం,పాల్గొన్నారు.



# బొల్లారం అయ్యప్ప ఆలయంలో భక్తుల కోసం మహా బిక్ష అన్నదానం

**అల్వాల్, డిసెంబర్ 17 (జనంసాక్షి):** బొల్లారం శ్రీ అయ్యప్ప దేవస్థానంలో మహా బిక్ష అన్నదానం జనవరి 20 నుంచి 26 వరకు ఘనంగా జరగనుంది. భక్తులు ఈ పవిత్ర సందర్భంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించవచ్చని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ సుమారు 700 నుంచి 800 మంది అయ్యప్ప భక్తులు అన్నదానంలో పాల్గొనను న్నారని వెల్లడించారు. ఈ కారణంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో నిండిపోవనుంది. భక్తులు జనవరి 20-26 మధ్య స్వర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు హెూరాహెూరీగా కోరారు.

# ఎంపీటీసీ జడ్పీటీసీ పోటీకి జనసేన పిలుపు



బీఫామ్ ఇస్తుంటున్న జనసేనమండల అధ్యక్షుడు రామకృష్ణ

**జిల్లెడు చౌదరి గూడెం (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో రాబోతున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు జనసేన పిలుపునిస్తుంది. ఎన్నికలో పోటీ చేసేందుకు జెనసేన బీఫామ్ లు ఇస్తానంటుంది. చాప కిందా నీరుల జెనసేన గ్రామాలకు పాకుతుంది. జెనసేనకి ఎక్కువ యువత ముగ్గుచూపుతుంది. ఎన్నికలకు మరికొదిరోజులే ఉండటంతో యువత జనసేన పార్టీ వైపు ఇంట్రస్ట్ చూపుతున్నారు. జిల్లేడు చౌదరిగూడ మండల్ జెనసేన అధ్యక్షులు రామకృష్ణ పార్టీలో జాయినింగ్‌కు యువతకు పిలుపునించారు. ఏంపిటిసిగా బరిలో దిగేందుకు సిదాం కావాలని పేర్కొన్నారు. బరిలో నీలేచే ప్రతి అభ్యర్థికి జెనసేన బీఫామ్ ఇస్తుందని పేర్కొన్నారు.తెలంగాణ జనసేన పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ నాయకత్వంలో రాజు నాయక్ అశ్రప్ విరోచితంగా ప్రయత్నం చేస్తున్నారు.

# సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 17 (జనం సాక్షి) :** స్థానిక సమస్యల పరిష్కారం కోసం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ బుధవారం డివిజన్ పరిధిలోని సంజయ్ పూరి కాలనీ, రింగుబస్తీ తదితర కాలనీలలో పర్యటించి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జగన్ మాట్లాడుతూ మౌలిక సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా సిసి రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటినుండి డివిజన్‌లో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. అభి వృద్ధి, మౌలిక వసతుల కల్పన నిరంతర ప్రక్రియ గా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, పాపయ్య గౌడ్, అరుణ్ రెడ్డి, అప్పల శ్రీను, శ్రీనివాస్ యాదవ్, రాము బస్తి నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తీ శ్రద్ధలతోనే..సత్ప్రవర్తన

## ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 17(జనంసాక్షి) :** ప్రతి వ్యక్తి భక్తి భావం పెంచుకోవాలని తద్వారా సత్ప్రవర్తన, పరోపకారం తదితర సామాజిక లక్షణాలు అలవాడతాయని తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డట్టు పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్‌లో జితేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆద్యాత్మిక కార్యక్రమంలో మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి పూలు వేసి తన భక్తిని చాటుకున్నారు. అయ్యప్ప పడి పూజ ఎంతో ధన్యమని చెప్పారు. ఆద్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లబిస్తుందన్నారు. ఆద్యాత్మిక కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఘాజీపూర్ నారాయణరెడ్డి, సర్పంచ్ డివై నరసింహులు, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి ,సహకార సంఘం మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్ రెడ్డి, డైరెక్టర్ రవిశంకర్, మాజీ సర్పంచులు గోపీనాయక్ పాండ్యా నాయక్ బుద్ధారం వెంకటయ్య, సీనియర్ నాయకులు రాములు నాయక్, కందనేలి మధుసూదన్ రెడ్డి, కొమ్ము గోపాల్ రెడ్డి, అంజిల్ రెడ్డి, నారాయణ గౌడ్,వార్డు సభ్యులు, వివిధ గ్రామాల అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను కలిసిన మోమిన్‌పేట మండల బిఆర్ఎస్ సర్పంచులు



**మోమిన్ పేట డిసెంబర్ 17 ( జనం సాక్షి) :** ఎన్నెపల్లిలోని బిఆర్ఎస్ భవన్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన మోమిన్ పేట్ మండలం టేకులపల్లి సర్పంచ్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ గారిశ్రీకాంత్ గౌడ్ దుర్గం చెరువు సర్పంచ్ లావణ్య మోహన్ కస్లాబాద్ గ్రామ సర్పంచ్ మధుర వేణి మోహన్ కేసారంగ్రామ సర్పంచ్ కృష్ణ లచ్చునాయక్ తండా సర్పంచ్ చోహన్ లక్ష్మి బాయి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి సన్మానం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించే విధంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ సర్పంచ్ లుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు న్యాయం చేయాలని న్యాయం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి వెంకట్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు హరిశంకర్ మండల ఎంపిటిసిల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రెజెన్సీ కాలేజీలో వింటేజ్ థీమ్‌తో గాలా లంచ్

## బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ హాజరు



**హైదరాబాద్, డిసెంబర్ 17 (జనంసాక్షి) :** ఖైరతాబాద్ దగ్గర యర్రమంజిల్లో ఉన్న రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హెూటల్ మేనేజ్‌మెంట్ చివరి సంవత్సరం విద్యార్థులు రేడియన్స్ రెస్టారెంట్లో వింటేజ్ థీమ్‌తో కూడిన ఫ్రెంచ్ గౌర్మెట్ గాలా లంచ్ను ఘనంగా నిర్వహించారు. ఈ లంచ్‌కు బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ హాజరయ్యారు. ఇందులో సంప్రదాయ యూరోపియన్ వంటకాల ప్రేరణతో ప్రొఫెషనల్ ఫైన్ డైనింగ్ ప్రమాణాలతో ఏడు కోర్సుల ప్రీ–ప్లేటెడ్ టేబుల్ డి'హెూట్ మెనూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ గాలాలో 50 పైగా చార్క్యూటరీ, క్యూర్డ్ మీట్స్, సుందరంగా అలంకరించిన చీజ్ డిస్‌ప్లే, స్మోర్‌గాస్టార్టా (స్కాండినేవియన్ సేవరీ కేక్), ఆర్టిసన్ బ్రెడ్ కౌంటర్, సలాడ్లు, హెూర్స్ డోవర్స్‌తో విస్తృత వంటకాల సమాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది బట్టర్ స్వాన్ శిల్పం. 10 కిలోల వెన్నతో చేసిన ఈ శిల్పం విద్యార్థుల కచ్చితత్వం, సృజనాత్మకతను అద్భుతంగా ప్రతిబింబించింది. చెఫ్ నాగ మణికాంత మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యం ఈ శిల్పంలో కనిపించింది. ఈ సందర్భంగా రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హెూటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ అద్భుతమన్నారు. పరిశ్రమకు అనుగుణమైన ఆత్మవిశ్వాసంతో కూడిన నిపుణులను తీర్చిదిద్దడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెఫ్ రిజ్వాన్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంగా పూడూరును ప్రకటించాలి

## పూడూరు గ్రామం రెవెన్యూపరంగా, విస్తీర్ణపరంగా విశాలమైంది

## మా నిదులు మాకే కావాలి : న్యాయవాది మహేందర్



**మేడ్చల్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మేడ్చల్ మున్సిపల్‌ను గ్రేటర్ హైదరాబాద్ మేడ్చల్ సర్కిల్ కార్యాలయం కిష్టాపూర్ సర్కిల్ కార్యాలయాండ్లగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సామాన్య ప్రజలకు అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరింది. ఈ నేపథ్యంలో పూడూరు గ్రామ నివాసి అయిన న్యాయవాది మహేంద్ర మాట్లాడుతూ పూడూరు గ్రామపంచాయతీ గతంలో మేజర్ గ్రామపంచాయతీగా ఉండడంతో పాటు సుమారు నాలుగువేల ఎకరాల చదరపు విస్తీర్ణం కలిగి ఉన్న ప్రాంతం కావడంతో ఇటు రెవెన్యూ పరంగా సైతం ప్రభుత్వానికి అధిక మొత్తంలో టాక్స్‌ల రూపంలో ప్రభుత్వానికి రాబడి వస్తుంది. ఇలాంటి నేపథ్యంలో కిష్టాపూర్ సర్కిల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పూడూరు గ్రామాన్ని విలీనం చేయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. అలాగే అభివృద్ధి సైతం కుంటుపడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.

# వైభవంగా అయ్యప్ప స్వామి 18వ పడిపూజ



**రాజేంద్రనగర్,డిసెంబర్17(జనంసాక్షి) :** హైదరాకోట్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 18వ పడిపూజ వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ మాజీ కార్పొరేటర్లు సంతోషి రాజిరెడ్డి, తలారి చంద్రశేఖర్, శ్రీనాథ్ రెడ్డి, సాగర్ గౌడ్ నాయకులు గోకరి సురేష్ గౌడ్, సంగారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ధర్మారం గ్రామ సర్పంచ్‌గా మేకల మేరీ ఆనంద్ ఘన విజయం

## హామీలన్నీ నెరవేరుస్తా.. గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు



**అడ్డగూడూర్/ధర్మారం (జనంసాక్షి) :** ధర్మారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన మేకల మేరీ ఆనంద్ ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ధర్మారం గ్రామంలో మొత్తం 8 వార్డులు ఉండగా, అందులో 7 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెంబర్లుగా విజయం సాధించారు. మిగిలిన ఒక వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. సర్పంచ్‌గా మేకల మేరీ ఆనంద్‌ను గెలిపించాలని గ్రామ ప్రజలు కోరుకున్న ఆకాంక్ష నెరవేరినట్లు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మేకల మేరీ ఆనంద్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని, ధర్మారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా ప్రజల సహకారం కోరారు. ఎమ్మెల్యే మందుల శామ్యూల్ నాయకత్వంలో ధర్మారం గ్రామాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్దామని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# తుమ్మలూరులో పోలింగ్ కేంద్రాల పరిశీలన



**మహేశ్వరం,డిసెంబర్17(జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలో మూడవ విడుత గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఓటరు జాబితాను,పోలింగ్ కేంద్రాలను సోమవారం మహేశ్వరం మండలంలోని మహేశ్వరం,తుమ్మలూరు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేసే సర్పంచ్,వార్డు సభ్యులను జాబితాను పరిశీలించారు.ఓటరు జాబితాలోని ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకోవాలని అధికారులకు సూచించారు.మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రంలోకి అనుమతించకూడదన్నారు.కౌంటింగ్ ప్రక్రియలో చిన్న తప్పిదాలకు తావివ్వకుండా ప్రశాంతంగా కౌంటింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ చేరిన ఓయాసిస్ జనని యాత్ర

**సమాజాల్లో ఫెర్టిలిటీ అవగాహన పెంపొందించడానికి మరో ముందడుగు**
**ఉచిత కన్సల్టేషన్లు, ఉచిత ఫెర్టిలిటీ పరీక్షలు**
**శాస్త్రాధారిత మార్గదర్శకాన్ని నేరుగా ప్రజలకు అందించే దేశవ్యాప్త ఉద్యమం**

**కరీంనగర్, 17 డిసెంబర్ (జనంసాక్షి) :** భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వేములవాడ చేరింది. టైర్ I, II, III ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎం ఎల్ ఏ చింతకుంట విజయ రమణా రవు, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మెన్ రాకేష్, వేములవాడ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమరయ్య, కరీంనగర్ కేఓజీఎస్ ప్రెసిడెంట్ డా పద్మలత, కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, వస్తాద్ కృష్ణ, దైత కుమార్, విద్యాసాగర్ హాజరై, ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారు.జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందించబడుతున్నాయి. వేములవాడ తర్వాత ఈ జనని యాత్ర పెద్దపల్లి, గుంతకల్లు, ఎమ్మిగనూరు ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళ్తుంది. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంఎల్‌ఏ విజయ రమణారవు మాట్లాడుతూ, "శాస్త్రీయ సమాచారం సమాజానికి చేరితే కుటుంబాలు శక్తిమంతం అవుతాయి, భయాలు, అపోహలు తొలగుతాయి, ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. నిపుణులను కుటుంబాలకు చేరువ చేసి, వారికి అవగాహనతో శక్తినిస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను." అని అన్నారు డా. దుర్గా జి. రావు, మెడికల్ డైరెక్టర్, కో–ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది." అని వ్యక్తపరిచారు. పుష్కరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరించుతున్నాం. ప్రతి జంట సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారు. డా. జిగ్నా తమగోంద్, క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం." అని అన్నారు.









"అనుకున్నదే జరిగింది. శ్రీనివాసుడి ప్రోద్బలంతో శ్రీనివాసపురం గ్రామం శ్రీనివాసరావు వశమైంది. ఊరికి చేస్తున్న ఉపకారం ఫలించి.. అది మరింత పురోభివృద్ధికి బాటలు వేసేలా ప్రోత్సహించింది. ప్రజలు ప్రగాఢంగా విశ్వసించి శ్రీనివాసుడి మాటను నిలబెట్టారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగిన శ్రీనివాసరావును గ్రామస్తులు మంచి మెజారిటీతో ఆదరించారు. మొత్తం పది వార్డుల్లో తొమ్మిది ఇండిపెండెంట్, ఒకటి కాంగ్రెస్ దక్కించుకోగా.. సర్పంచ్‌ను మాత్రం 245 ఓట్ల మెజారిటీతో ఆదరించారు. ఎన్నారై యలమంచిలి శ్రీనివాస చౌదరి పిలుపును సాదరంగా స్వీకరించి ప్రజలు ఆయన కోరిన వ్యక్తికే పట్టం కట్టారు.

*హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 17 (జనంసాక్షి)*




# శ్రీనివాసపురం శ్రీనివాసుడిదే...

### కుటుంబ నేపథ్యం


**శ్రీనివాస చౌదరికి భార్య, ఇద్దరు కుమారులు**
**భార్య సాఫ్ట్ వేర్ ఉద్యోగిని**
**పెద్దబ్బాయి న్యూరో సర్జన్**
**చిన్నబ్బాయి ఎనిమిదో తరగతి**

**శ్రీనివాస చౌదరి విద్యాభ్యాసం ఒకటవ తరగతి శ్రీనివాసపురం గ్రామంలో, రెండవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేటలో, 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు మఠంపల్లి బ్రదర్స్ స్కూల్లో, ఇంటర్మీడియట్ గౌతమ్ జూనియర్ కాలేజీ, విజయవాడ, ఇంజనీరింగ్ కాంచీపురం లో 1999లో అమెరికాలోని వర్జీనియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం**

## పుట్టిన ఊరు కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు

**మౌలిక వసతులు కల్పించడమే నా ధ్యేయం**
**అనునిత్యం మీకు అండగా ఉంటా**
**గ్రామ అభివృద్ధిలో నా ప్రయాణం కొనసాగుతుంది**
**ఎన్ఆర్ఐ యలమంచిలి శ్రీనివాస్ చౌదరి**

ఆశతో కాకుండా ఆశయంతో గ్రామంలో అభివృద్ధి చేసి చూపిస్తానని యలమంచిలి శ్రీనివాస్ చౌదరి అన్నారు. హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన కీ.శే రిటైర్డ్ ఉపాధ్యాయులు యలమంచిలి నరేంద్రనాథ ప్రసాద్ లలితమ్మ దంపతుల కుమారుడు యలమంచిలి శ్రీనివాస్ చౌదరి గత నాలుగు సంవత్సరాలుగా శ్రీనివాసపురంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వృత్తి రీత్యా అమెరికాలోని వర్జీనియాలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య శిరీష చౌదరి, ఇద్దరు కుమారులు నిషిత్ చౌదరి, రిషిత్ చౌదరి ఉన్నారు. నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. శ్రీనివాసపురం గ్రామంలో ఆంజనేయస్వామి గుడికి ఆర్థిక సహాయం, స్థానిక రామాలయంలో కళ్యాణ మండపం, గంగమ్మ గుడి, శివాలయం, గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి గుడికి, స్థానిక చర్చి కాంపౌండ్ వాల్, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, బ్లీచింగ్ పౌడర్, అనారోగ్య బారిన పడిన బాధితులకు ఆర్థిక సహాయంతో పాటు ప్రతి సంవత్సరం సంక్రాంతి, బతుకమ్మ సంబరాలు ముగ్గుల, క్విజ్ పోటీలు, కబడ్డీ, వాలీబాల్ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం వినాయక, కనకదుర్గమ్మ విగ్రహాలు పంపిణీ, క్రీడాకారులకు, వ్యవసాయ రైతు కూలీలకు టీ షర్టులు, గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫామ్, అలాగే గ్రామ పంచాయితీ, బోర్ మోటర్లు, గుంటల మయమైన రోడ్లు రిపేర్లు, వికలాంగులకు ఆర్థిక సహాయంతో పాటు గ్రామానికి పక్కన ఉన్న లింగగిరి గ్రామంలో రామాలయానికి కళ్యాణ మండపంతో పాటు, 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం, లింగగిరి గ్రామానికి చెందిన నిరుపేద బాధితుడికి ఆర్థిక సహాయం చేశారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కళావేదికను డిజిటల్ క్లాస్ రూమ్ గా ఏర్పాటు చేస్తాం. ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శ్రీనివాసపురం గ్రామాన్ని జిల్లాస్థాయిలో మోడల్ గ్రామపంచాయతీగా నిలుపుతా మన్నారు. అనునిత్యం గ్రామ ప్రజలకు అండగా ఉంటామన్నారు. గ్రామాన్ని అన్ని గ్రామాల్లో కన్నా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు.




**ఇండిపెండెంట్ సర్పంచ్‌గా కట్టా శ్రీనివాసరావు ఘన విజయం**

**240 ఓట్ల మెజారిటీతో గెలుపు**

**ఎన్నారై యలమంచిలి శ్రీనివాస చౌదరి ప్రోద్బలంతో విజయపథం**

**గ్రామం మరింత పురోగతికి సాధ్యం**


# వలస కార్మికులకు గుర్తింపునివ్వరూ..!

**అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం (డిసెంబర్ 18)**

ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పెరుగుతున్న వలసలను పరిగణనలోకి తీసుకున్న ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ 1990 డిసెంబర్ 18న జరిగిన సమావేశంలో వలసకార్మికులు, వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తీర్మానం ఆమోదించిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా జరుపుతారు. వలసదారులు ఎదుర్కొంటున్న సవాళ్లు బలవంతపు వలసలు సంఘర్షణలు, హింస లేదా ప్రకృతి వైపరీత్యాల కారణంగా చాలా మంది వ్యక్తులు తమ ఇళ్లను వదిలి వెళ్తున్నారు. గడిచిన 2020 గుణాంకాల ప్రకారం 281 మిలియన్లకుపైగా ప్రజలు అంతర్జాతీయ వలసదారులుగా ఉన్నారు, వివిధ సంక్షోభాల కారణంగా లక్షలాది మంది అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. ఆరోగ్య ప్రమాదాలు వలసదారులు తరచుగా అంటు వ్యాధులకు గురికావడం, మానసిక ఆరోగ్య సమస్యలు, ఆరోగ్య సంరక్షణ సేవలకు




తగినంత ప్రాప్యత లేకపోవడం వంటి ముఖ్యమైన ఆరోగ్య ప్రమాదాలను ఎదుర్కొంటారు. ఆహారపు అలవాట్లలో మార్పులు, వాతావరణ పరిస్థితులు వలసదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వలసకు ముందు కలిగే గాయాలు, పునరావాసం ఇబ్బందుల వల్ల ఈ సవాళ్లు మరింత తీవ్రతరం అవుతున్నాయి. ఆర్థిక ఒత్తిళ్లు స్వదేశాలలో ఆర్థిక అస్థిరత చాలా మంది విదేశాలలో, ఇతర ప్రాంతాలలో మెరుగైన అవకాశాలను వెతుక్కునేలా చేస్తుంది. అయితే, వలసదారులు తమ ఆతిథ్య దేశాలలో నిరుద్యోగం, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు వంటి అనేక అడ్డంకులను తరచుగా ఎదుర్కొంటారు. ఆర్థిక ప్రభావం వలసదారులు కార్మిక మార్కెట్లో కీలక పాత్ర పోషిస్తారు. అవసరమైన ఉద్యోగాలను భర్తీ చేస్తారు. నైపుణ్య అంతరాలను పరిష్కరిస్తారు. ముఖ్యంగా తమ ఆర్థిక వ్యవస్థలను నిలబెట్టుకోవడానికి వలస కార్మికులపై ఆధారపడే వృద్ధాప్య సమాజాలలో, ఆవిష్కరణ, వ్యవస్థాపకతను నడిపించడం ద్వారా వారు ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తారు. సాంస్కృతిక సుసంపన్నత వలసదారులు తమ ఆతిథ్య దేశాల సాంస్కృతిక నిర్మాణాన్ని సుసంపన్నం చేసే విభిన్న దృక్పథాలు, సంప్రదాయాలు, నైపుణ్యాలను తీసుకువస్తారు. ఈ వైవిధ్యం సృజనాత్మకత, ఆవిష్కరణలను పెంపొందిస్తుంది, మొత్తం సమాజానికి ప్రయోజనం చేకూరేలా ఉంటుంది. వలసదారుల గుర్తింపు రోజుగా గుర్తించడం మాత్రమే కాకుండా వాళ్లకు ఉన్న హక్కులపట్ల, చర్యలపట్ల ఎలాంటి మార్పులు తీసుకవచ్చారు అనేది ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉంది. వలస కార్మికుల కుటుంబాలకు మొబైల్ వైద్యశాల ద్వారా వైద్య సేవలు అందించాలి, వారికి కావలసిన కనీస అవసరాలు ఆహారం అందించడం, తాత్కాలిక గుడారాలను అందించడం లాంటి చర్యలు తీసుకోవాలి, అతిముఖ్యమైన విషయం సంచార జాతుల కుటుంబాల చిన్నారులు విద్యకు దూరం అవుతున్నారు, వారికి చదువుకునే అవకాశం లేకుండా పోతుంది, వాళ్లలో ఉండే నైపుణ్యానికి గుర్తింపు లేకుండా పోతుంది. వాళ్ళ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారికి విద్యను అందించగలిగితే వాళ్లలో ఉండే నైపుణ్యాన్ని దేశానికి ఉపయోగకరంగా ఉంటుంది.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్, 9493613555**